PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

approved by Govt of INDIA, TELANGANA
DK MEDIA
OUR SERVICES
* NEWS PAPER * NEWS CHANNEL * DK GRAPHICS
* DK ADS & PROMOTIONS * DK PRINTERS * DK PUBLICATIONS
WE'RE HIRING REPORTERS
for more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 02 సంచిక : 22 గురువారం, ఆగస్టు 20 2026, పేజీలు - 4 వెల : 5 రూ/-

## పేపర్ లీక్‌లపై కేంద్రం

# సర్జికల్ స్ట్రైక్



**న్యూ ఢిల్లీ :** దేశవ్యాప్తంగా నిర్వహించే ప్రతిష్టాత్మక పోటీ పరీక్షల్లో పేపర్ లీకేజీలు, ప్రశ్నపత్రాల్లో దొర్లిన తప్పులు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును, వారి తల్లిదండ్రుల నిరీక్షణను తీవ్ర ఆందోళనకు గురిచేసిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వ్యవస్థపై విద్యార్థుల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఎన్‌టీఏలో భారీ ప్రక్షాళన చర్యలకు శ్రీకారం చుట్టారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రత, ఖచ్చితత్వాన్ని తీసుకురావడమే లక్ష్యంగా ఏకంగా 600 మంది సబ్జెక్ట్ నిపుణులను ప్యానెల్ నుంచి తొలగించి, వారి స్థానంలో సరికొత్త నిపుణులను నియమించనున్నారు. ప్రశ్నపత్రాల పరిశీలనకు 'నాలుగంచెల వ్యవస్థ'. యూజీసీ-నెట్ వంటి పరీక్షల్లో అనువాద లోపాలు, అచ్చుతప్పులు, ప్రశ్నల పునరావృతం వంటి తీవ్ర సమస్యలు తలెత్తడంతో ప్రశ్నపత్రాల రూపకల్పన ప్రక్రియను కట్టుదిట్టం చేశారు. 4 దశల పరిశీలన: ఇకపై ప్రతి ప్రశ్నపత్రాన్ని పరీక్షకు ముందు నాలుగు స్థాయిల్లో నిశితంగా పరిశీలిస్తారు. విషయ నిపుణులు, సైకోమెట్రీ నిపుణులు, స్వతంత్ర విశ్లేషకులు పేపర్‌ను పరిష్కరించి భాషా దోషాలు, ఫార్మాటింగ్ సమస్యలు, సాంకేతిక లోపాలు ఏవీ లేకుండా చూస్తారు. 30 రోజుల్లో ఆడిట్ రిపోర్ట్: ఎన్‌టీఏ పరీక్షల నిర్వహణ ప్రక్రియ మొత్తాన్ని సమగ్రంగా ఆడిట్ చేసి, సరిదిద్దిన చర్యలపై 30 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని మంత్రి జోషి ఆదేశించారు. సీఐఎస్ఎఫ్ భద్రత -- హెడ్‌క్వార్టర్స్ తరలింపు.. పరీక్షల గోప్యతను కాపాడేందుకు మౌలిక సదుపాయాలు ఇంకా కార్యాలయ భద్రతను అత్యున్నత స్థాయికి తీసుకెళ్తున్నారు.. కార్యాలయ మార్పు: దక్షిణ ఢిల్లీలోని ఓఖ్లా పారిశ్రామిక ప్రాంతం నుంచి సెంట్రల్ ఢిల్లీలోని మింటో రోడ్ గవర్నమెంట్ ప్రెస్ భవనంలోకి ఎన్‌టీఏ ప్రధాన కార్యాలయాన్ని యుద్ధప్రాతిపదికన తరలిస్తున్నారు. సీఐఎస్ఎఫ్ మోహరింపు: కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం బృందాల ను మోహరించి, ఎన్‌టీఏ ప్రధాన మరియు ప్రాంతీయ కార్యాలయాలకు 24 గంటల పటిష్ట భద్రతను కల్పించనున్నారు. కాన్ఫిడెన్షియల్ ఆపరేషన్స్ : అత్యంత రహస్యంగా సాగే ప్రశ్నపత్రాల పనుల కోసం ప్రత్యేక ఏకాంత గదులు, ఇంటర్నెట్ లేని కంప్యూటర్ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ పరికరాల డిపాజిట్ నిబంధనలను తప్పనిసరి చేశారు.

## మోదీ ప్రభుత్వం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోంది



**న్యూ ఢిల్లీ :** విద్యార్థులు, యువత భవిష్యత్తును గత 12 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీ స్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం తీవ్ర విమర్శలు చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్య, ఉపాధి అవకా శాలు కల్పించేలా కాంగ్రెస్ సమగ్ర 'ఎడ్యు కేషన్ టు ఎంప్లాయ్‌మెంట్ రోడ్‌మ్యాప్' రూపొందించాల్సిన సమయం ఆసన్న మైందని అన్నారు. దిల్లీలని ఇందిరా భవన్ లో బుధవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం ప్రారంభ ప్రసంగం సందర్భంగా ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. 'దేశంలో కొత్త పాఠశాల లు ప్రారం భం కావాల్సి ఉంది. అవి కాక పోగా, ఇటీ వల సంవత్సరాల్లో సుమారు 94వేల పాఠ శాలలు మూతపడ్డాయి. యువత భవిష్య త్తును మెరుగుపరిచే విధా నాల స్థానంలో విద్యా రంగంలో ప్రైవేటీ కరణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రైవేటీకర ణ పెరగడంతో ఉన్నత విద్య ఖరీదైనదిగా మారుతోంది. కుటుంబాలకు ఉన్నత విద్య అందుబాటులో లేకుండా పోతోంది.

## ప్రజాసమస్యలు అసెంబ్లీలో

# చర్చిస్తేనే విలువ



**అమరావతి:** దేవాలయం వంటి అసెంబ్లీని ఓ పార్టీ మొత్తం బహిష్కరించడం చరిత్రలోనే లే దని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో మాట్లా డిన చంద్ర బాబు అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చిస్తే విలువ, గుర్తింపు ఉంటాయని, అలాకా కుండా బయట కూర్చొని ఎంత మాట్లాడినా ఏం విలువ ఉండదని వివరించారు. ప్రజాస్వా మ్య వ్యవస్థలో అసెంబ్లీ అనేది అత్యున్నత స్థానమని అలాంటి వేదికను ఓ పార్టీ బహి ష్కరించడం తన రాజ కీయ జీవితంలో చూడలే దన్నారు. ప్రజలు సభ్యుల్ని ఎన్నుకునేది తమ సమస్యలపై అసెం బ్లీలో మాట్లాడతారనేనని సీఎం అన్నారు. వారికి రాజకీయాలు అవసర మా?: గతంలో 1978లో వెంకయ్యనాయుడు, జైపాల్‌రెడ్డిలు ఇద్దరే సభను అల్లాడించారని గుర్తు చేశారు. 1989-94 సమయంలో ఎన్టీఆ ర్ మధ్యలో కొన్ని రోజులు సభకు రాకపోయినా తామంతా పార్టీ తరఫున అసెంబ్లీలో ప్రజల కోసం పోరాడామని వివరించారు. 2019-24 మధ్య తాను సభలో సవాల్ చేసి బయటకు వచ్చినా తమ ఎమ్మెల్యేలు చివరి రోజు వరకు ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించారని వెల్లడించారు. ప్రజాస్వామ్యాన్ని చులకన చేసే 'గొడ్డలి పార్టీ' నాయకుడికి రాజకీయాలు అవసరమా? అని చంద్రబాబు నిలదీశారు.

## టికెట్ ధరల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం

# కొత్త జీవో



**హైదరాబాద్:** భారీ బడ్జెట్ సినిమాల టికెట్ ధరల పెంపు విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టికెట్ ధరల పెంపు ద్వారా అదనంగా వచ్చే వసూళ్లలో 20 శాతం మొత్తాన్ని సంక్షేమ కార్యక్రమాలకు కేటాయిం చాలని స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎఫ్‌డీసీ)కు ఇవ్వాలని ఆదేశి ంచింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. 'పెద్ది', 'రాజాసాబ్', 'మనశంకర వరప్రసాద్ గారు', 'అఖండ 2' వంటి చిత్రాలకు ఇది వర్తిం చనుంది. ఈ సినిమాల టికెట్ ధరల పెంపుతో వచ్చిన కలెక్షన్‌లో 20 శాతాన్ని తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో పాటు, టీజీఎఫ్‌డీసీ ఖా తాల్లో జమ చేయాల్సి ఉంటుంది. ఈ 20 శాతం వాటాను ఎగ్జిబిటర్ల (థియేటర్ల యజమానులు) నుంచి వసూలు చేసి, సంబంధిత ఖాతాల్లో జమ చేయాల్సిన బాధ్యత నిర్మాతలపై ఉంటుం దని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. ఇటీవల విడుదలైన భారీ చిత్రాలతో పాటు భవిష్యత్తులో రాబోయే పెద్ద సినిమాలకు కూడా ఈ నిబంధన కచ్చితంగా అమలు చేయాలని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నిర్ణయంతో సినీ పరిశ్రమలోని కార్మికుల సంక్షేమానికి ఆర్థిక భరోసా లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

## మంథని అభివృద్ధికి రూ.800 కోట్లతో

# రహదారుల పనులు

- కమాన్‌పూర్--మంథని నాలుగు లేన్ల రహదారికి రూ.200 కోట్లు
- ప్రతి 15 రోజులకు రహదారి పనులపై సమీక్ష రూ.20 కోట్లతో ఎన్‌ఏసీ స్కిల్ డెవలప్‌మెంట్
- 18 నెలల్లో పనులు పూర్తి చేస్తాం
- మంథని లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో మంత్రులు కోమటిరెడ్డి, తుమ్మల, శ్రీధర్ బాబు



**మంథని :** మంథనిలో బుధవారం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేశారు. గంగాపురి వద్ద రూ.20 కోట్లతో ఎన్‌ఏసీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, మంథని--రామగుండం నాలుగు లేన్ల రహదారి విస్తరణకు రూ.21 కోట్లు, ఇతర ఆర్‌అండ్‌బీ రహదారులకు రూ.97 కోట్లు, మంథని పట్టణంలో రూ.15 కోట్లతో బీటీ రోడ్లు, రూ.9 కోట్లతో అంతర్గత సీసీ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో నాలుగు మండలాల లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మైనార్టీలకు కుట్టుమిషన్లు, మహిళా స్వశక్తి సంఘాలకు చెక్కులను మంత్రులు పంపిణీ చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి రూ.800 కోట్లకు పైగా నిధులు మంజూరు చేశామని తెలిపారు. గోదావరి నదిపై హై లెవల్ బ్రిడ్జికి రూ.125 కోట్లు, బైపాస్ రహదారికి రూ.162 కోట్లు, హెచ్ఏఎం రహదారులకు రూ.203 కోట్లు, మంథని--ఓడేడు రహదారికి రూ.60 కోట్లు తదితర పనులకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. అన్ని రహదారి పనులను 18 నెలల్లో పూర్తి చేస్తామని, ప్రతి 15 రోజులకు పనుల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తామని వెల్లడించారు. కమాన్‌పూర్ నుంచి మంథని మున్సిపాలిటీ వరకు నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి సుమారు రూ.200 కోట్లు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం తీసుకుంటామని, 15 రోజుల్లో ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు.

## ప్రజా పాలన కాదు..

# ప్రజా కంటక పాలన




**హైదరాబాద్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ప్రజాపాలనగా లేదని ప్రజా కంటక పాలనగా కొనసాగుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే, మాజీ మంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ) ఆరోపించారు. బుధవారం తెలం గాణ భవన్‌లో లైసెన్స్ సర్వేయర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం 70వేల ఉద్యోగాలు ఇచ్చామని, గొప్పలు చెప్పుకోవడమే తప్ప, వారికి జీతాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. జీతాలు ఇవ్వం మీరు రైతుల దగ్గర లంచాలు తీసుకోండి అని ప్రభుత్వం పరోక్షంగా సూచి స్తుం దని విమర్శించారు. యు వత సాధించనది ఏదీ లేదని, ఇటీవల కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు కూడా జెన్ జీ పోరాటాన్ని గుర్తు చేసుకో వాలని ప్రభుత్వానికి సూచిం చారు. తెలంగాణలో కూడా అదే పరిస్థితి వస్తుందని జోస్యం చెప్పారు. ప్రభుత్వం పని చేస్తే ప్రతిపక్ష పార్టీ వద్దకు ప్రజలకు ఎందుకు వస్తారని ప్రశ్ని ంచారు. సర్వేయర్ల సమస్యలు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న విధంగా ఉన్నాయని పేర్కొ న్నారు. ఇప్పటికే ఇద్దరు సర్వేయర్లు ఆత్మ హత్య చేసుకున్నారని, వారి సమస్యలనువచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ ప్రస్తావి స్తుందని వెల్లడించారు. ఉద్యోగాల విషయంలో రేవంత్ రెడ్డి అబద్ధాలు ఆడుతున్నారని విమర్శించారు.

## టికెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా




**వరంగల్ :** కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోతే పరకాల నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని మం త్రి కొండా సురేఖ కుమార్తె సుష్మితా పటేల్ సం చలన ప్రకటన చేశారు. పరకాల నియో జకవర్గంలో మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకల సందర్భంగా సుష్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. పర కాల నియోజకవర్గ రాజకీయాలపై సుష్మితా పటేల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ రెడ్డి వ్యవ హారశైలిలో మార్పు వచ్చిందని అన్నా రు. 'పొంగులేటి ముఖ్యమం త్రా.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రా? అసలు ఎవరు సీఎం అనేది అర్థం కావడం లేదు' అని సుష్మితా వ్యాఖ్యానిం చారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు తన తండ్రి కొండా మురళీ కూడా సహకరించారని సుష్మితా పటేల్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టే సమయంలో కొండా మురళీ సహకారం ఉందని అన్నారు. అందుకు ప్రతిఫలంగా కొండా ముర ళీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చారని, అయితే ఆ హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. 'హామీ ఇవ్వలేదని ప్రమాణం చేస్తారా?' కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఇక్కడి మైసమ్మపై ప్రమాణం చేయగలరా? అని సుష్మితా పటేల్ సవాల్ చేశారు.

## కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలపై

# హైకోర్టు కీలక వ్యాఖ్యలు.




**హైదరాబాద్, ఆగస్టు 19:** ఉచిత పథకాలు, ప్రజాధనం వినియోగంపై తెలంగాణ హైకోర్టు లో బుధవారం కీలక చర్చ జరిగిం ది. చర్చ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చట్టబద్ధత లేని పథకాలకు ప్రజాధనం వృథా చేస్తే ఎలా అని హైకోర్టు ప్రశ్నిం చింది. ప్రభుత్వ రంగ సంస్థలను లాభాల్లోకి తెచ్చి.. ఆ డబ్బును ఉచిత పథకాలకు ఖర్చు చేయొచ్చు కదా అని ధర్మాసనం అభిప్రాయ పడింది. భూసేకరణలో న్యాయం జరగక బాధితులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని హైకోర్టు పేర్కొంది. భూ బాధితుల సమస్యలపై ప్రభుత్వం ఏం చేస్తుందో రేపు(గురువారం) చెప్పాలని ఆదేశించింది. తదుపరి విచారణను మరుసటి రోజుకు వాయిదా వేసింది. కాగా, కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తివేయాలని తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాదులు హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ రెండు పథకాల లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్‌పై ఉన్న స్టేను ఎత్తి వేయటంపై హైకోర్టు గురువారం నిర్ణయం తీసుకోనుంది.

# ఫోటోగ్రఫీ చరిత్రను భద్రపరిచే అద్భుతమైన సాధనం కెమెరా

- దంతాలపల్లి మండల ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు మోడెం సోమేశ్



విశాలజ్యోతి (దంతాలపల్లి)
దంతాలపల్లి మండల కేంద్రములో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు మోడెం సోమేశ్ జెండా ఆవిష్కరణ చేసినా అనంతరం మోడెం సోమేశ్ మాట్లాడుతూ సమాజంలో జరిగే ప్రతి ముఖ్యమైన సంఘటనను కళ్లకు కట్టినట్లు చూపించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఫోటోగ్రఫీ కేవలం ఒక వృత్తి మాత్రమే కాకుండా నాటి జ్ఞాపకాలను చారిత్రక ఘట్టాలను భవిష్యత్ తరాలకు అందించే ఒక గొప్ప సాధనమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ఫోటోగ్రాఫర్లు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఎండ వానలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న ఫోటోగ్రాఫర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు యూనియన్ తరఫున కృషి చేస్తామని తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఫోటోగ్రఫీ రంగం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఏరుకొండ సాయి జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ము నాగన్న మండల కోశాధికారి మధు సీనియర్ ఫోటో గ్రాఫర్స్ ఇమామ్,సి.హెచ్ రాము అక్కెర యుగేందర్ మాణిక్యరావు చారి విజయ్ అమరేందర్ భూపాల్ యూనియన్ సభ్యులు ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో బాధిత కుటుంబానికి బరోసా

- ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అభిమాని కళ్యాణ్



తొర్రూరు, విశాలజ్యోతి:
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన నకేర కంటి కళ్యాణ్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ ఓ అభిమాని ముందుకు సాగుతున్నారు. పవన్ కళ్యాణ్ ఆలోచనలు, ప్రజల సమస్య లపై స్పందించే తీరుతో స్ఫూర్తి పొందిన ఆయన, సమాజానికి తనవంతు సహాయం అందించాలనే సంకల్పంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇటీవల క్రిష్టాపురం గ్రామంలో అకాల మరణం చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తూ 25 కేజీల బియ్యం సహాయం చేస్తూ ఆ గ్రామానికి చెందిన నకేర కంటి ముత్తయ్య, నకేర కంటి వంశీ, స్వప్న, భూలక్ష్మి అకాల మరణానికి చింతిస్తూ వారి చిత్రపటాలకు పూలమాలవేసి వారి కుటుంబాలకు తన వంతుగా సహాయం చేస్తూ ప్రజల కష్టాలను తెలుసుకుని వారికి అండగా నిలవడం, అవసరమైన వారికి సహాయం చేయడం, యువతను సామాజిక సేవ వైపు ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు నకేరకంటి కళ్యాణ్. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడమే తన లక్ష్యమని ఆయన పేర్కొంటున్నారు. పవన్ కళ్యాణ్ చూపిన ప్రజా సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. అభిమానం మాటల్లో కాకుండా సేవా రూపంలో చూపించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ఈ అభిమాని పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు.

ఈ కార్యక్రమంలో సుమన్, దినేష్, రాజు, శివ , జోసఫ్,స్వామి తేజ్,కిరణ్, కిషోర్ సన్నీ, వంశీ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు..

# ఇన్‌పుట్ డీలర్లు రైతులకు సాంకేతిక సహాయకులుగా పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్ సూచన



భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):
ఇన్‌పుట్ డీలర్లు రైతులకు సాంకేతిక సహాయకులుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగు పంటల మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. చుంచుపల్లి రైతు వేదికలో బుధవారం దేశీ శిక్షణ కోర్సును పూర్తి చేసుకున్న 39 మంది ఇన్‌పుట్ డీలర్లకు జిల్లా కలెక్టర్ అంకిత్ డిప్లొమా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్‌పుట్ డీలర్లు రైతులకు వ్యవసాయ సాంకేతిక సమాచారాన్ని అందించే పారా ఎక్స్‌టెన్షన్ ప్రొఫెషనల్స్‌గా కీలకపాత్ర పోషించాలని సూచించారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికత శాస్త్రీయ సాగు పద్ధతులు ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలను రైతులకు చేరవేస్తూ వారి ఆదాయం పెంపొందించేందుకు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో పంటల మార్పిడి ఆయిల్‌పామ్ కూరగాయలు మిరప తదితర ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. ఒకే రకమైన పంటలను వరుసగా సాగు చేయడం వల్ల భూసారంపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు భూసార పరిరక్షణ సేంద్రియ కర్బనాన్ని పెంపొందించే పద్ధతులపై అవగాహన కల్పించాలని సూచించారు. నీటి లభ్యత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకునేలా తగిన సాంకేతిక సూచనలు అందించాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో సుమారు 37 శాతం లోటు వర్షపాతం నమోదైన నేపథ్యంలో నీటి లభ్యతకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకునేలా సూచనలు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని సుమారు 2,300 చెరువుల్లో 35 శాతం కంటే తక్కువ నీటి నిల్వలు ఉన్నందున మట్టి తేమ భూసార పరీక్షలు ప్రత్యామ్నాయ పంటల సాగు నీటి వినియోగం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి మండలంలో సంబంధిత అధికారులు అందుబాటులో ఉన్నందున వ్యవసాయ శాఖ నీటిపారుదల పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ఇన్‌పుట్ డీలర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆయిల్‌పామ్ కూరగాయలు మిరప తదితర ప్రత్యామ్నాయ పంటల సాగుతో పాటు నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపికపై సూచనలు ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు క్రిమిసంహారక మందుల వినియోగాన్ని క్రమంగా తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. యూరియా వినియోగాన్ని తగ్గించే దిశగా నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇన్‌పుట్ డీలర్లు తమ వ్యాపారంతో పాటు వ్యవసాయ రంగంలో వస్తున్న సాంకేతిక మార్పులను రైతులకు చేరవేసి అధిక దిగుబడులు సాధించేలా ప్రోత్సహించాలని తెలిపారు. దేశీ శిక్షణలో ప్రతిభ కనబరిచిన గుడిపాటి విజయభాస్కర్ గోల్డ్ మెడల్, అనగారి కళ్యాణ్ సిల్వర్ మెడల్ సాధించినందుకు జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్ ప్రజలకు అందుతున్న రెవెన్యూ సేవలు దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా భూ భారతి, సాదా బైనామా కింద కార్యాలయానికి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. భూ భారతి కింద కార్యాలయానికి వచ్చిన మొత్తం దరఖాస్తులు స్వీకరించినవి పరిశీలనలో ఉన్నవి ధ్రువీకరించినవి పరిష్కరించినవి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను రికార్డుల ఆధారంగా కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో సుభాషిని, ఫెసిలిటేటర్ డేవిడ్ జైపాల్ రావు, వ్యవసాయ శాఖ ఏవోలు, వ్యవసాయ శాఖ అధికారులు, ఇన్‌పుట్ డీలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు



వరంగల్, విశాలజ్యోతి:
దేవాదాయ ధర్మాదాయ అటవి పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ గారి పుట్టినరోజు సందర్భంగా వరంగల్ లోని కొత్తవాడ కొండా లక్ష్మణ్ బాబూజీ జంక్షన్ వద్ద ఉదయం 10 గంటలకు 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యెలుగం లీలావతి సత్యనారా యణ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్క దేవాలయాన్ని పునరుద్ధించే కార్యక్రమాన్ని తమ భుజస్కందాలపై వేసుకొని ముందుకు సాగుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభి వృద్ధి పథంలో నడిపిస్తున్న కొండా సురేఖ గారికి కార్యకర్తల తరఫున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఇట్టి కార్యక్రమ ంలో భాషకర్ల హరికృష్ణ పటేల్. రేహన. నాగవేళ్ళి రాజు,రాళ్ల బండి ఉమా, బూర శారద, కందకట్ల సరళ, చింతకాయల రమ, జయశ్రీ, రాళ్ల బండి సుభద్ర, కాముని సుభ ద్ర, ఆడెపు శ్రీలత, బాసబత్తిని అశ్విని, గణపతి, రజాక్, రాము లు, కుడికాల రమేష్, కాసోజు సురేందర్, రాపెల్లి మొగిలి, ఎండి రఫీక్, మల్లేశం, కన్నన్ వెంకటేశ్వర్లు, చింత కాయల వినయ్, రాళ్ల బండి నవీన్, మరియు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఆఫీస్ కనిపించేటట్టు చర్యలు తీసుకోండి




- పలు సమస్యలపై ప్రజావాణిలో వినతి పత్రం అందించిన మునిగడప

భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి): కార్పొరేషన్ ఆఫీసును ప్రజలు గుర్తుపట్టే విధంగా ప్రహరీ గోడను ఎత్తుగా నిర్మాణం చేసి దానిపై పరిశుభ్రత ప్రభుత్వ పథకాల బొమ్మలను వేసి సుందరంగా తీర్చిదిద్దాలని మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునగడ ప వెంకటేశ్వర్లు ప్రజావాణిలో కమిషనర్, మేయర్ కు వినతి పత్రాన్ని అందించారు.

బుధవా రం కార్పొరేషన్ ఆఫీసులో వినతి పత్రాన్ని అందించిన అనం తరం ముని గడప మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని సుధీర ప్రాంతాల నుండి వారి అవస రాల నిమిత్తం వచ్చే ప్రజలకి కార్పొరేషన్ ఆఫీస్ ను గుర్తు పట క ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారని ఆయన అన్నారు. ఈ సమస్యతో పాటుగా కోతులు కుక్కలు పందుల సమస్య విపరీ తంగా ఉంద ని కోతులు కుక్కల బారి నుండి ప్రజలను కాపాడాలని అన్నారు.

అలాగే సీజ నల్ వ్యాధులు ప్రబలకుండా పందుల సంచా రాన్ని నివారించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## ఉత్సాహంగా ఫ్రెషర్స్ పార్టీ సెలబ్రేషన్స్





కామారెడ్డి జిల్లా, విశాలజ్యోతి:
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ మర్కల్ నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్ )నందు ఫ్రెషర్స్ పార్టీ సెలెబ్రేషన్స్ చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి జ్యోతి ప్రజ్వలన చేశారు.తదనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడా రు.విద్యార్థులంతా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో, నృత్యాలతో అలరించారు. మిస్ ఫ్రెషర్ గా ప్రియదర్శిని, మిస్ స్టైలిష్ గా భవాని, మిస్ టాలెంట్ గా మన్విత ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, కల్చరల్ కమిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ కే. వనజ, సభ్యులు నవనీత, ప్రియాంక, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆధార్ పార్టీతోనే బడుగులకు న్యాయం

- బి.సి ల ఐక్యతే సమాజ ప్రగతికి బలమైన పునాది
- 2028 ఎన్నికల్లో అధికారమే ఆధార్ పార్టీ ప్రధాన లక్ష్యం
- ఆధార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఈడ శేషగిరిరావు



హనుమకొండ, విశాలజ్యోతి:
బహుజనులు రాజకీయ కూలీలు కాదని, ఆధార్ పార్టీతోనే బడుగులకు న్యాయం జరుగుతుందని, బి.సి ల ఐక్యతే సమాజ ప్రగతికి బలమైన పునాదని ఆధార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సుప్రీంకోర్టు న్యాయవాది డా. ఈడ శేషగిరిరావు అన్నారు. బుధవారం హన్మకొండ జిల్లా కేంద్రం నేచర్ 369 హోటల్ నందు అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఆధార్) పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలను అందలం ఎక్కించాలనే ముఖ్య ఉద్దేశంతో రాజకీయ మనుగడ సాగిస్తున్న ఆధార్ పార్టీని ప్రజలు ఆదరించాలన్నారు.వెనుకబడిన వర్గాలు ఐక్యంగా ఉంటేనే హక్కుల సాధన తో పాటు మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. యువత అన్ని రంగాల్లో రాణించాలని, సమాజ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా పనిచేయాలన్నారు. సమాజంలోని అన్ని వర్గాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. బీసీ వర్గాలకు వారి జనాభా నిష్పత్తి కి అనుగుణంగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. 2028లో అధికారమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని, ప్రజా సమస్యలపై పోరాటం చేసే ఆసక్తి కలిగిన యువతకు ఆధార్ పార్టీలో అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లో ఆధార్ పార్టీ పోటీ చేసే విధంగా ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు ఆయన తెలిపారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన ఆధార్ పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆధార్ పార్టీ వివిధ జిల్లాల అధ్యక్షులు, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, బి.సి సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్, మొగిలయ్య ఫౌండేషన్ కార్యదర్శి కూనూరు రంజిత్ గౌడ్, బి.సి సంఘాల నాయకులు మార్క రవి గౌడ్, కంకేటి సాగర్, కూనూరు రాకేశ్, కామగోని శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు మహిళల భద్రతపై అవగాహన



కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా, విశాలజ్యోతి:
కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు చింతలమానపల్లి మండల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో షీటీం ఆధ్వర్యంలో బాలికలు మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాగజ్‌నగర్ షీ టీం ఇన్‌చార్జి ఏఎస్ఐ సునీత మాట్లాడుతూ విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు,ఆపద సమయంలో ఎలా స్పందించాలి, డయల్ 100 మరియు112 వినియోగం, సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకుసాగాలని, ఎలాంటి వేధింపులు ఎదురైన వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైనా సమస్యలకు గురైతే కాగజ్‌నగర్ షీ టీం నంబర్ 8712670565 కు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు.

ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్ఓ శ్రీజా నందిని, ఉపా ధ్యాయులు, షీ టీం సభ్యులు రమాదేవి శ్రీని వాస్,సునీత,రజిత తదితరులు పాల్గొన్నారు.

# మాలలకు అన్యాయం జరుగుతుంది



- మంత్రి వివేక్ కు మద్దెల వినతిపత్రం

భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):
వర్గీకరణలో మాలలకు అన్యాయం జరిగిందని ఈ విషయంలో ఆలోచన చేసి మాలలకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరుతూ మంత్రి వివేక్ కు వినతి పత్రం అందించినట్లుగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ బుధ వారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ హేతుబద్ధంగా శాస్త్రీయబద్ధంగా జరగలేదని ఎస్సీలలో ఒక వర్గాన్ని మాత్రమే సంతృప్తిపరిచి సంతోషపెట్టడానికి ప్రభుత్వాలు పరుగులు తీసి ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ తీసుకొచ్చాయని అన్నారు. విద్యా ఉద్యోగాలలో మాలలకు రోస్టర్ పాయింట్లు పెంచాలని సూచించారు. చేవెళ్ల డిక్లరేషన్ను అనుసరించి ఎస్సీ కార్పొరేషన్ కు కేటాయించిన నిధులను ఎస్సీల అభివృద్ధికి ఖర్చు చేయాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి గనులు పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి అందించినట్లుగా భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ పేర్కొన్నారు.

దళిత జాతికి విస్తృతమైన విశిష్టమైన సేవలను అందిస్తున్నందుకుగాను ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ను మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వరరావును మంత్రి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

# విద్యను నిర్వీర్యం చేసే ఆలోచన వద్దు




- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం ప్రతిపాదన సరి కాదు
- జీవో 97ను రద్దు చేసి శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలి

**ఏఐఎస్ఎఫ్ కలెక్టరేట్ ముట్టడి విజయవంతం**


**భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి):** సాంకేతిక విద్యాశాఖను నిర్వీర్యం చేసే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కె షాహిద్, వరక అజిత్ డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన నిర్వహించి ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో 97ను రద్దు చేయడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలని డిమా ండ్ చేశారు. సాంకేతిక విద్యను బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యార్థులు ఈసెట్ ప్రవేశ పరీక్ష రాసే అర్హత కోల్పోయి కార్పొరేట్ కంపెనీల్లో తక్కువ వేతనాలకే పనిచేసే పరిస్థితులు దాపురిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. డిప్లొమా విద్యార్థులకు ఎంతో కాలంగా అమల్లో ఉన్న లాటరల్ ఎంట్రీ విధానాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. 1957 నుంచి ఎంతో మంది సాంకేతిక నిపుణులను తీర్చిదిద్దిన పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను కాపాడుకునేందుకు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు కొరిమి సంజయ్, జిల్లా సమితి సభ్యులు ఉమామహేశ్వర్, రాజు, కమల్, షబ్బీర్, నాయకులు కోమలి, మానస, మన్విత, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డీ.ఎం.అండ్.హెచ్ ఓఓ



**వరంగల్ జిల్లా, విశాలజ్యోతి:** వరంగల్ జిల్లా నగరంలోనీ కరీమాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రనికి మొట్ట మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసిన ఎస్.ఆర్. ఆర్.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.అనిత. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంటాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా , ఎన్ హెచ్ ఎం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నూకల అంజి యాదవ్, ఎస్ ఆర్ ఆర్ తోట పట్టణ ఆరోగ్య కేంద్రం అకౌంటెంట్ శ్వేత, ల్యాబ్ టెక్నీషియన్ మౌనిక డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కార్డియో చేస్తున్నప్పటికీ బరువు తగ్గడం లేదా
## అయితే అందుకు కారణాలు ఇవే



బరువు తగ్గేందుకు కార్డియో వ్యాయామాలు మంచి మార్గంగా వైద్య నిపుణులు చెబుతుంటారు. నడక, పరుగు, సైక్లింగ్ వంటి ఏరోబిక్ వ్యాయామాలు గుండె వేగాన్ని పెంచడంతోపాటు శరీరం ఎక్కువ కేలరీలను ఖర్చు చేసేలా చేస్తాయి. శరీరంలో నిల్వ ఉన్న శక్తిని వినియోగించడం ద్వారా బరువు తగ్గించే ప్రక్రియకు ఇవి సహాయపడతాయి. అయితే ప్రతిరోజూ కార్డియో చేస్తున్నంత మాత్రాన బరువు తప్పకుండా తగ్గుతుందని చెప్పలేం. ఆహారం, మెటబాలిజం, కండరాల పరిమాణం, ఒత్తిడి, రోజువారీ కదలికలు వంటి అంశాలు కూడా బరువు నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయి. కార్డియో వ్యాయామాల సమయంలో శరీరం ఎక్కువ శక్తిని ఖర్చు చేస్తుంది. అయితే వ్యాయామం పూర్తయిన తర్వాత ఆ అదనపు కేలరీల ఖర్చు అదే స్థాయిలో కొనసాగదు. అందువల్ల కార్డియోపై మాత్రమే ఆధారపడకుండా ఆహారం, శక్తి వినియోగం, కండరాల ఆరోగ్యం వంటి అంశాలను కూడా సమతుల్యం చేసుకోవాలి.

**అధికంగా తినడం..**

ప్రతిరోజూ కార్డియో చేస్తున్నప్పటికీ బరువు తగ్గక పోవడానికి ఒక కారణం వ్యాయామం తర్వాత ఎక్కువగా తినడమే. కార్డియో చేసిన తర్వాత ఆకలి పెరగడం సాధారణం. ఈ సమయంలో అవసరానికి మించి కేలరీలు తీసుకుంటే వ్యాయామం ద్వారా ఖర్చైన కేలరీలను తిరిగి భర్తీ చేసే అవకాశం ఉంటుంది. ఫలితంగా బరువు తగ్గడానికి అవసరమైన కేలరీ లోటు ఏర్పడదు. మరో కారణం మెటబాలిక్ అడాప్టేషన్. శరీరం ఒకే రకమైన వ్యాయామానికి అలవాటు పడినప్పుడు అదే వ్యాయామాన్ని గతంలో కంటే మరింత సమర్థవంతంగా చేయడం ప్రారంభించవచ్చు. దాంతో అదే స్థాయి వ్యాయామానికి శరీరం తక్కువ శక్తిని ఖర్చు చేసే అవకాశం ఉంటుంది. దీని వల్ల కొంతకాలం తర్వాత బరువు తగ్గే వేగం తగ్గుతుంది. అధికంగా కార్డియో చేయడం వల్ల కండరాల పరిమాణం తగ్గే అవకాశం కూడా ఉంటుంది. కండరాలు తగ్గినప్పుడు విశ్రాంతి సమయంలో శరీరం ఖర్చు చేసే శక్తి కూడా తగ్గుతుంది. దీంతో బరువును తగ్గించుకోవడం లేదా కొనసాగించడం మరింత కష్టంగా మారుతుంది. అందుకే బరువు తగ్గే ప్రయత్నాల్లో కండరాలను కాపాడుకోవడం కూడా ముఖ్యమే.

**కదలికలు తక్కువగా ఉండడం..**

వ్యాయామం చేసే సమయం మినహా మిగిలిన రోజంతా కదలికలు తగ్గిపోవడం మరో కారణం అవుతుంది. కొందరు వ్యాయామం చేసిన తర్వాత ఎక్కువసేపు కూర్చోవడం లేదా విశ్రాంతి తీసుకోవడం వల్ల రోజువారీ కదలికలను తగ్గించుకోవచ్చు. నడక, ఇంటి పనులు వంటి వ్యాయామం కాకుండా చేసే శారీరక కదలికలు కూడా రోజువారీ కేలరీల వినియోగంలో ముఖ్యమైన భాగమే. అధిక ఒత్తిడి కూడా బరువు నియంత్రణపై ప్రభావం చూపిస్తుంది. ఒత్తిడి పెరిగినప్పుడు కార్టిసాల్ వంటి హార్మోన్ల స్థాయిలు పెరుగుతాయి. దీని ప్రభావంతో ఆకలి, ఆహారపు అలవాట్లు మారే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా పొట్ట చుట్టూ కొవ్వు నిల్వకు ఇది సంబంధం కలిగి ఉంటుంది. అందువల్ల బరువు తగ్గే ప్రయత్నంలో ఒత్తిడిని నియంత్రించడం కూడా అవసరం. కార్డియో వ్యాయామాల నుంచి మెరుగైన ఫలితాలు పొందాలంటే ఒకే రకమైన వ్యాయామాన్ని ప్రతిరోజూ చేయకుండా రొటీన్‌లో మార్పులు చేయడం ఉపయోగకరంగా ఉంటుంది. హై-ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ (ఎxxఐ), క్రాస్-ట్రైనింగ్ వంటి వివిధ రకాల కార్డియో వ్యాయామాలను కలపడం ద్వారా శరీరానికి కొత్త సవాలు ఇవ్వవచ్చు. అయితే వ్యాయామం తీవ్రతను వ్యక్తిగత సామర్థ్యానికి అనుగుణంగా ఎంచుకోవాలి.

**ఆహారంపై శ్రద్ధ అవసరం..**

ఆహారంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలి. పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్లు, సంపూర్ణ ధాన్యాలు వంటి పోషకాలు అధికంగా ఉండే సంపూర్ణ ఆహారాలకు ప్రాధాన్యం ఇవ్వడం మంచిది. వ్యాయామం చేస్తున్నామనే కారణంతో అదనపు కేలరీలను అధికంగా తీసుకోకుండా మొత్తం ఆహార పరిమాణాన్ని గమనించాలి. కార్డియోతోపాటు స్ట్రెంగ్త్ ట్రైనింగ్‌ను కూడా చేర్చుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. బరువులు ఎత్తే వ్యాయామాలు కండరాలను నిర్మించడానికి, కాపాడుకోవడానికి సహాయపడతాయి. కండరాల పరిమాణాన్ని కాపాడుకోవడం వల్ల శరీర శక్తి వినియోగాన్ని మెరుగ్గా నిర్వహించుకోవడానికి సహాయపడుతుంది. బరువు తగ్గే లక్ష్యాలను వాస్తవికంగా నిర్ణయించుకోవడం కూడా ముఖ్యం. ఒక నిర్దిష్ట సమయంలో ఎంత బరువు తగ్గాలనుకుంటున్నారో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించుకుని, వ్యాయామం, ఆహారపు అలవాట్లను గమనించడం ద్వారా ఏ మార్పులు ఉపయోగపడుతున్నాయో తెలుసుకోవచ్చు. బరువు ఒక్కటే కాకుండా శరీర ఆకృతి, ఫిట్‌నెస్, శక్తి స్థాయిలలో వచ్చే మార్పులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. రోజువారీ అడుగుల సంఖ్యను కూడా నిర్లక్ష్యం చేయకూడదు. వ్యాయామం చేసిన తర్వాత ఎక్కువసేపు కూర్చోవడం వల్ల రోజులోని మొత్తం శారీరక కదలిక తగ్గిపోతుంది. వ్యాయామం కాకుండా జరిగే శారీరక కార్యకలాపాల ద్వారా ఖర్చయ్యే శక్తిని నీట్ (చీజూు) అని పిలుస్తారు. రోజంతా స్థిరంగా కదులుతూ ఉండటం, తరచూ నడవడం వంటి అలవాట్లు మొత్తం శక్తి వినియోగాన్ని పెంచడంలో సహాయపడతాయి.

**తగినంత నిద్ర ఉండాలి..**

నిద్ర నాణ్యత కూడా బరువు నియంత్రణలో భాగమే. తగినంత విశ్రాంతి లభిస్తే శరీరానికి వ్యాయామం చేయడానికి అవసరమైన శక్తి అందుతుంది. నాణ్యమైన నిద్రతో వ్యాయామాలను క్రమం తప్పకుండా కొనసాగించడం సులభమవుతుంది. ఆహారంలో తగినంత ప్రోటీన్ ఉండేలా చూసుకోవడం కూడా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రోటీన్ ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగించడంలో సహాయపడుతుంది. దీంతో తరచూ ఆకలి వేయడం, అనవసరంగా తినడం తగ్గుతుంది. అంతేకాకుండా ప్రోటీన్‌ను జీర్ణం చేసుకోవడానికి శరీరం కొంత ఎక్కువ శక్తిని వినియోగిస్తుంది. ప్రతిరోజూ కార్డియో చేయడం మాత్రమే బరువు తగ్గడానికి హామీ ఇవ్వదు. వ్యాయామంతో పాటు ఆహారం, స్ట్రెంగ్త్ ట్రైనింగ్, రోజువారీ కదలికలు, ఒత్తిడి నియంత్రణ, నాణ్యమైన నిద్ర, తగినంత ప్రోటీన్ వంటి అంశాలను సమతుల్యం చేసుకోవడం ద్వారా బరువు తగ్గే ప్రయత్నాలకు మెరుగైన ఫలితాలు పొందవచ్చు. శరీరం ఒకే రకమైన వ్యాయామానికి అలవాటు పడితే రొటీన్‌లో మార్పులు చేయడం, పురోగతిని క్రమం తప్పకుండా గమనించడం కూడా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు.

# డయాబెటిస్ ఉన్నవారు డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమా

మధుమేహం ఉన్నవారు ముఖ్యంగా కాళ్లలో నరాల సమస్యలు ఉన్నవారు వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఓ అధ్యయనం సూచిస్తోంది. ఆరోగ్య నిపుణుల ప్రకారం.. మధుమేహం వల్ల శరీరంలోని రక్తనాళాలు, నరాలు దెబ్బతినే అవకాశం ఉంటుంది. దీనివల్ల చూపు మందగించడం, మూత్రపిండాల సమస్యలు, గుండె జబ్బులు, గాయాలు త్వరగా మానకపోవడం వంటి సమస్యలు రావచ్చు. అయితే మధుమేహం వల్ల నరాలు దెబ్బతినడం వాహనం నడిపే సామర్థ్యంపైనా ప్రభావం చూపుతుందని చాలామందికి తెలియదు. పెడల్స్ విషయంలో సమస్యలు రావచ్చువాహనం నడుపుతున్నప్పుడు మనం కిందికి చూడకుండానే బ్రేక్, యాక్సిలరేటర్‌ను గుర్తించి నొక్కుతుంటాం. మన పాదాలు ఎక్కడ ఉన్నాయో చూడకుండానే తెలుసుకునే ఈ సామర్థ్యాన్ని వైద్య పరిభాషలో ప్రొప్రియోసెప్షన్ అంటారు. మధు మేహం కారణంగా కాళ్లలోని నరాలు దెబ్బతిన్నప్పుడు ఈ సామర్థ్యం తగ్గిపోవచ్చు. ముఖ్యం గా పాదాలు, చీలమండలలో స్పర్శ తగ్గడం వల్ల పాదం ఏ స్థానంలో ఉందో సరిగ్గా గుర్తించడం కష్టమవుతుంది.నరాలు దెబ్బతింటే ఏం జరుగుతుంది?మధుమేహం వల్ల పాదాలు, కాళ్లలో నరాలు దెబ్బతినడాన్ని డయాబెటిక్ పెరిఫెరల్ న్యూరోపతి అంటారు.




ఇది మధుమేహం ఉన్నవారిలో సాధారణంగా కనిపించే సమస్య. దీని వల్ల పాదాల్లో తిమ్మిరి, మంట, జలదరింపు వంటి లక్షణాలు కనిపించవచ్చు. సమస్య పెరిగే కొద్దీ పాదాలపై ఒత్తిడి, స్పర్శను గుర్తించే సామర్థ్యం తగ్గుతుంది. కొంతమందికి ఈ సమస్య ఉన్న విషయం మొదట్లో తెలియకపోవచ్చు. ఇలాంటి నరాల సమస్య వాహనం నడిపేటప్పుడు కూడా ఇబ్బందులకు దారితీయవచ్చు. ముఖ్యంగా ఒక్కసారిగా బ్రేక్ వేయాల్సిన పరిస్థితుల్లో పాదం ఏ పెడల్‌పై ఉందో గుర్తించడంలో ఇబ్బంది కలగవచ్చుఅధ్యయనంలో ఏం తేలింది?మధుమేహం కారణంగా నరాల సమస్య ఉన్నవారి డ్రైవింగ్ సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు 44 మంది లైసెన్స్ ఉన్న డ్రైవర్లతో డ్రైవింగ్ సిమ్యులేటర్ ద్వారా ఓ అధ్యయనం చేశారు. వారిలో 15 మందికి మధుమేహం కారణంగా కాళ్లలో నరాల సమస్యలు ఉన్నాయి. మిగిలిన వారికి అలాంటి సమస్యలు లేవు. అధ్యయనంలో భాగంగా వారిని కష్టమైన, పదునైన మలుపుల్లో వాహనం నడపాలని కోరారు.నరాల సమస్య ఉన్న కొంతమంది డ్రైవర్లు మలుపుల్లో వేగాన్ని తగ్గించేందుకు బ్రేక్ వేయాల్సిన సమయంలో పొరపాటున యాక్సిలరేటర్‌ను నొక్కారు. నరాల సమస్య లేని డ్రైవర్లలో మాత్రం ఇలాంటి తప్పిదం కనిపించలేదు. దీంతో మధుమేహం వల్ల కాళ్లలో నరాల సమస్యలు ఏర్పడితే బ్రేక్, యాక్సిలరేటర్ మధ్య తేడాను గుర్తించడంలో ఇబ్బంది కలిగే అవకాశం ఉందని పరిశోధకులు సూచించారు.మెదడుకు సరైన సమాచారం అందకపోవచ్చుమన పాదాలు, చీలమండలలో ఉండే నరాలు వాటి స్థానం గురించి మెదడు కు సమాచారం అందిస్తాయి. నరాలు దెబ్బతిన్నప్పుడు ఈ సమాచారం సరిగ్గా అందకపోవచ్చు.

# పడుకునే ముందు గ్లాసు ధనియాల నీరు తాగితే ఆరోగ్యానికి మంచిదా

వంటల్లో సువాసన, రుచిని పెంచేందుకు ధనియాలను విరివిగా ఉపయోగిస్తాం. అయితే ధనియాల్లో రుచితో పాటు పలు పోషకాలు, యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు కూడా ఉంటాయి. అందుకే ధనియాలను నీటిలో నానబెట్టి తీసుకునే అలవాటు చాలామందిలో ఉంది. ముఖ్యంగా రాత్రి పడుకునే ముందు ధనియాల నీటిని తాగితే జీర్ణక్రియకు మేలు చేస్తుందని చెబుతారు.జీర్ణక్రియకు మేలు చేయొచ్చుధనియాల నీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ ఒకు కొంత ఉపశమనం లభించవచ్చని భావి స్తారు. ముఖ్యంగా కడుపు ఉబ్బరం, అజీర్తి వంటి స్వల్ప సమస్యల్లో ఉపయోగకరంగా ఉండొచ్చు. అయితే మలబద్ధకం లేదా ఎసిడిటీకి ఇది ఖచ్చితమైన చికిత్స కాదు.శరీరానికి ద్రవాలు అందుతాయిధనియాల నీరు శరీరానికి ద్రవాలను అందించడంలో సహాయపడుతుంది. రాత్రి పడుకునే ముందు ఎక్కువగా కాకుండా కొద్దిగా తీసుకోవడం మంచిది. నిద్రకు ముందు అధికంగా ద్రవాలు తాగితే మధ్యలో బాత్రూమ్‌కు వెళ్లాల్సి రావచ్చు.రక్తంలో చక్కెర విషయంలో.



ధనియాల్లో ఉండే కొన్ని సహజ సమ్మేళనాలు రక్తంలో చక్కెర స్థాయిలపై ప్రభావం చూపవచ్చని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే ధనియాల నీటిని మధుమేహానికి చికిత్సగా భావించకూడదు. మధుమేహానికి మందులు వాడుతున్న వారు ఇలాంటి పానీయాలను క్రమం తప్పకుండా తీసుకునే ముదు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. బరువు తగ్గడంలో సహాయపడుతుందా

ధనియాల నీరు తాగడం వల్ల నేరుగా శరీరంలోని కొవ్వు కరిగిపోతుందని చెప్పడానికి బలమైన ఆధారాలు లేవు. అయితే ఇది తక్కువ కేలరీల పానీయం కావడంతో చక్కెర కలిపిన పానీయాలకు బదులుగా తీసుకుంటే ఆరోగ్యకరమైన ఎంపికగా ఉంటుంది. బరువు తగ్గడానికి సమతుల ఆహారం, వ్యాయామం, సరైన నిద్ర ముఖ్యమైనవి.నిద్రకు ఉపయోగపడుతుందాధనియాల్లోని కొన్ని సహజ సమ్మేళనాలు శరీరానికి విశ్రాంతి కలిగించడంలో సహాయ పడవచ్చని చెబుతారు. అయితే ధనియాల నీరు తాగితే నిద్ర నాణ్యత ఖచ్చితంగా మెరుగుపడుతుందని నిర్ధారించడానికి తగిన ఆధారాలు లేవు.ఉదయం కడుపు తేలికగా అనిపించొచ్చురాత్రి తేలికపాటి ధనియాల నీటిని తీసుకోవడం వల్ల కొందరికి ఉదయం జీర్ణక్రియ సాఫీగా జరిగినట్లు అనిపించవచ్చు. అయితే ప్రతి ఒక్కరిలోనూ ఒకే విధమైన ఫలితం ఉండదు.ఎలా తీసుకోవాలిఒక గ్లాసు నీటిలో కొద్దిగా ధనియాలను రాత్రంతా నానబెట్టి, ఉదయం వడకట్టి తాగడం సాధా రణ పద్ధతి. రాత్రే తాగాలనుకుంటే పడుకునే ముందు ఎక్కువ పరిమాణంలో తీసుకోకుండా ఉండటం మంచిది.

# సముద్రంలో గల్లంతైన 7 మంది

## మత్స్యకారులు ముమ్మరంగా గాలింపు

**కోనసీమ:** సముద్రంలో గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పారాదీప్‌కు సుమారు 15 నాటికల్ మైళ్ల దూరంలో 'ముత్యాలమ్మ' పేరుతో ఉన్న పసుపు రంగు బోటును అధికారులు గుర్తించారు. ఈ బోటు గల్లంతైన మత్స్యకారులు వెళ్లిన బోటేనా? అనే విషయాన్ని ప్రత్యేక బృందాలు పరిశీలిస్తున్నాయి. ఆగస్టు 3న కోనసీమ జిల్లా ఓడలరేవు ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్ నుంచి 'ముత్యాలమ్మ' బోటులో ఏడుగురు మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లారు. అనంతరం వారు గల్లంతయ్యారు. అప్పటి నుంచి వారి ఆచూకీ కోసం అధికారులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.సుమారు 300 నాటికల్ మైళ్ల పరిధిలో గాలింపు కొనసా




గుతోంది. కోస్ట్‌గార్డ్‌కు చెందిన ఐదు నౌకలు, నేవీకి చెందిన రెండు నౌకలు గాలింపు చర్యల్లో పాల్గొంటున్నాయి.

అలాగే నేవీకి చెందిన రెండు అత్యాధునిక విమానాలతోనూ సముద్రంలో గాలిస్తున్నారు. గల్లంతైన మత్స్య కారుల కుటుంబాలకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు. మత్స్య కారుల ఆచూకీ కోసం ఒడిశా, పశ్చిమ బెంగా ల్, అసోం తీర ప్రాంత రక్షణ విభాగా లతో సమన్వయం చేసుకుంటున్నారు. మరో వైపు, గల్లంతైన బోటులో సుమారు 1,000 లీటర్ల డీజిల్, 20 రోజులకు సరిపడా ఆహార నిల్వ లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం సముద్ర వాతావరణం అనుకూల ంగా ఉండటంతో మత్స్యకారులు క్షేమంగా ఉండే అవకాశం ఉందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నిర్లక్ష్యపు డ్రైవింగ్ మలుపు వద్ద

### అదుపుతప్పిన బైక్ యువకుడి మృతి




**కృష్ణా :** ట్రాఫిక్ నిబంధనలు కఠినతరం చేస్తున్నా.. కొందరు వాహనదారుల్లో నిర్లక్ష్యం మాత్రం వీడటం లేదు. అతి వేగంగా వాహనాలను నడుపుతూ చివరకు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. తాజాగా, ఇలాంటి ప్రమాదమే కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలంలో చోటుచేసుకుంది. అతివేగంగా బైక్ నడిపిన ఓ యువకుడు.. మూలమలుపు వద్ద వాహనాన్ని అదుపు చేయలేకపోయాడు. బైక్ అదుపుతప్పడంతో రోడ్డుపై నుంచి పల్టీలు కొడుతూ ఎగిరి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడిని దేవరకొండ రాజేష్ (21)గా పోలీసులు గుర్తించారు. రాజేష్ ఉయ్యూరు నుంచి పామర్రు వైపు బైక్‌పై వెళ్తుండగా మంటాడ సెంటర్ సమీపంలో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. యువకుడి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

ఈ ఘటన మరో సారి అతి వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల జరిగే అనర్థాలను గుర్తుచేస్తోంది. రహదా రులపై వేగం కంటే ప్రాణాలే ముఖ్యమని, ముఖ్యంగా మలు పులు, కూడళ్ల వద్ద వాహనాలను అప్ర మత్తంగా నడపాల్సిన అవసరం ఉందని ఈ ప్రమా దం హెచ్చరిస్తోంది.

# ప్రత్యక్ష ఎన్నికల్లో మేయర్ మున్సిపల్ చైర్మన్

## ఎంపికతో అనేక ప్రయోజనాలు నారాయణ

**అమరావతి:** ప్రత్యక్ష ఎన్నికల ద్వారా మేయర్, మున్సిపల్ చైర్మన్ ఎంపికతో అనేక ప్రయోజనాలు ఉంటాయని మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఎన్నికల్లో నేరు ఎంపికైన వారికి బలమైన ప్రజామోదం ఉంటుందని అన్నారు. బుధవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. కౌన్సిలర్లు, కార్పొరేటర్ల ప్రభావం మేయర్, మున్సిపల్ చైర్మన్‌పై ఉండదని స్పష్టం చేశారు. వీరిద్దరు వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని వివరించారు.అలాగే సుదీర్ఘ అభివృద్ధి ప్రణాళికలు అమలుపరిచే అవకాశం ఉంటుందని అన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు వేగవంతం




చేయవచ్చునని చెప్పారు. పెట్టుబడిదారులు, పరిశ్రమలు, పర్యాటక రంగాన్ని మేయర్, చైర్మన్ యాక్టివ్‌గా ప్రమోట్ చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాదు.. వీరిద్దరిపై రాజకీయ ప్రభావం తగ్గుతుందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకూ అవసరమైన పనులు చేసే అవకాశం ఉంటుందని అన్నారు.అంతకుముందు అసెంబ్లీలో పురపాలక శాసనాల 4వ సవరణ బిల్లును మున్సిపల్ పరపాలన శాఖ మంత్రి నారాయణ ప్రవేశ పెట్టారు. దీనికి సంబంధించిన చట్ట సవరణ చేస్తూ ప్రవేశపెట్టిన బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దీంతో ఇకపై మేయర్, మున్సిపల్ చైర్మన్ ఎంపిక ప్రత్యక్ష ఎన్నికల ద్వారా జరగనుంది. ఇప్పటి వరకూ వీరిద్దరిని పరోక్ష పద్దతిలో ఎన్నుకుంటున్న సంగతి తెలిసిందే.

# విజయవాడలో భారీ కార్పొరేట్ మోసం

**విజయవాడ:** విజయవాడలో భారీ కార్పొరేట్ మోసం వెలుగులోకి వచ్చింది. తప్పుడు సమాచారంతో యూనియన్ బ్యాంక్ నుంచి రూ. 24 కోట్లను నిందితులు కొట్టేశారు. యూనియన్ బ్యాంక్ ద్వారా లోన్ తీసుకున్న డబ్బుతో ఎలాంటి యూనిట్లు ఏర్పాటు చేయకుండా లోన్ మొత్తాన్ని షెల్ కంపెనీల ద్వారా నిందితులు మళ్లించారు. ఈ క్రమంలో ఆ బ్యాంకు అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ. 23.85 కోట్లకు బదులుగా కేవలం రూ.25 లక్షల నిల్వలు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు.ఈ విషయాన్ని ఆలస్యంగా గుర్తించి సీబీఐకి యూనియన్ బ్యాంక్ ఏజీయం శ్రీకాంత్ పాత్రో ఫిర్యాదు చేశాడు. యూనియన్ బ్యాంక్ నుంచి ఓంకార విజయలక్ష్మి ఫ్లెష్స్ ప్రైవేట్ లిమిటెడ్ లోన్



తీసుకునట్లు ఆ బ్యాంక్ ఏజీయం తెలిపారు. బ్యాంక్ లోన్ రాగానే ఆరు నెలల్లోనే ఇద్దరు డైరెక్టర్ల రాజీనామా చేశారు. ఈ కేసులో నిందితులుగా డైరెక్టర్లు కోట భానుప్రసాద్, కోట శ్రావణి, కోట పృథ్వీ వెంకటతేజ, కోట రాహుల్ సాయి బాలాజీతోఅధికారులు చేర్చారు.

# మెగా డీఎస్సీపై వైసీపీ ఆందోళన ఏపీ మండలిలో హైటెన్షన్

**అమరావతి :** ఏపీ అసెంబ్లీ, శాసన మండలి సమావేశాలు మూడో రోజు ప్రారంభమ య్యాయి. శాసనమండలిలో మెగా డీఎస్సీపై వైసీపీ సభ్యులు వాయిదా తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ వాయిదా తీర్మానాన్ని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు తిరస్కరించారు. ఈ నేపథ్యంలో చైర్మన్ పోడియం వద్ద వైసీపీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. వారి ఆందోళనతో శాసనమండలిలో గందరగోళం నెలకొంది. డీఎస్సీపై చర్చ పెట్టాలని వైసీపీ సభ్యులు డిమాండ్ చేశారు. పోడియాన్ని చుట్టుముట్టి ఆ పార్టీ సభ్యులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మెడలో నల్ల కండవాలతో ఆ పార్టీ సభ్యులు సభకు వచ్చారు. వైసీపీ సభ్యులు ఆందోళనతో ఏపీ శాసన మండలిని చైర్మన్ కాసేపు వాయిదా వేశారు.వైసీపీ సభ్యులు సభను గౌరవించటం లేదు: మంత్రి నాదెండ్ల మనోహర్‌వైసీపీ సభ్యులు సభను గౌరవించటం లేదని మంత్రి




నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. చైర్మన్ సభను ఆర్డర్‌లో పెట్టాలని సూచించారు. చైర్మన్ టేబుల్‌ను కొడుతూ ఎందుకు నినాదాలు చేస్తున్నారని ప్రశ్నించారు. సభా మర్యాద కాపాడాల్సిన బాధ్యత సభ్యులపైనా ఉందని తెలిపారు. మనోహర్ వ్యాఖ్యలపై చైర్మన్ కొయ్యే మోషేను రాజు అసహనం వ్యక్తం చేశారు. సభా నిర్వహణ, నిబంధనల గురించి మీకు బాగా తెలుసు అని అన్నారు. వారిపై ఎలాంటి చర్యలు ఎలా తీసుకోవాలో మీకు తెలుసునని చెప్పారుసభ సంప్రదాయాల ప్రకారం జరగాలి: అచ్చెన్నాయుడు

సభ సంప్రదాయాల ప్రకారం జరగాలని ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. జగన్ హయాంలో కూడా మీరు చైర్మన్‌గా వ్యవహరించారని అన్నారు. రెడ్ లైన్ గీసి విపక్షాల వాళ్లు దాటి వస్తే సస్పెండ్ చేశారని ప్రస్తావించారు.

ఇప్పుడు కూడా అలాగే చేసేందుకు మీకు అధికారాలున్నాయని తెలిపారు. మూడు రోజులుగా సభకు అంతరా యం కలిగిస్తుంటే చర్యలు ఎందుకు తీసుకో వట్లేదని నిలదీ శారు. చైర్మన్‌ను కించపర చాలనే ఆలోచన తమకు లేదని.. ఆయనకు పవర్స్ ఉన్నాయని చెప్పారు.

# ఏపీలో మున్సిపల్ ఎన్నికలకు

## ప్రభుత్వం సన్నాహాలు




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ )శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని మొత్తం 100 అర్బన్ లోకల్ బాడీలకు (ఖూదీం) ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో ఇప్పటికే పాలకవర్గాల గడువు ముగిసిన 87 పురపాలక సంఘాలు ఉండగా, వచ్చే నవంబర్‌తో పదవీకాలం ముగియనున్న మరో 13 మున్సిపాలిటీలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఎన్నికలకు ముందస్తు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ముఖ్యంగా బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టం చేసింది. అయితే ఈ రిజర్వేషన్ల ఖరారు సుప్రీంకోర్టు తీర్పునకు లోబడి ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది.

**ఓటర్ల జాబితా, వార్డుల విభజనపై దృష్టి..**

ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం, వార్డుల విభజన, ఇతర ఎన్నికల ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేసి నోటిఫికేషన్ ప్రక్రియను చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ప్రభుత్వం ఆదేశించింది. ఎన్నికలను సకాలంలో నిర్వహించేందుకు సం బంధిత శాఖలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించింది.

మరోవైపు 16వ ఆర్థిక సంఘం గ్రాంట్లు సాధించడమే లక్ష్యం గా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్ణీత సమ యంలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఎన్నికలు పూర్తయితే స్థానిక సంస్థలకు ఎన్నికైన పాలకవర్గాలు ఏర్పడి పరి పాలన మరింత వేగవంతం కానుంది.

# ఏపీ మండలి డిప్యూటీ చైర్మన్‌గా

## వైసీపీ ఎమ్మెల్సీ ఏకగ్రీవ ఎన్నిక



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ మండలి డిప్యూటీ చైర్మన్ గా వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలిలో టీడీపీ, బీజేపీ, జనసేన సభ్యుల కంటే వైసీపీ సభ్యులు మెజార్టీ సంఖ్యలో ఉండడంతో కూటమి తరుపున ఎవరూ నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో బుధవారం మాధవరావు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు మండలి చైర్మన్ మోషేన్ రాజు ప్రకటించారు.అనంతరం మాధవరావును చైర్మన్ స్థానంలో కూర్చోబెట్టి అభినందించారు. ఈ కార్యక్రమానికి కూటమి సభ్యులు చైర్మన్ సీటు వద్దకు రాకపోవడంతో మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. కూటమి సభ్యులు సభా సంప్రదాయాలను పాటించడం లేదని ఆరోపించారు. చైర్ పట్ల అగౌరవంగా వ్యవహరించడం మంచిది కాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములు సహజమని, సభా సాంపరదాయాలు, గౌరవాలు శాశ్వతం అని అన్నారు.

# పాలిటిక్స్‌లోకి విజయసాయి రెడ్డి రీ ఎంట్రీ

## త్వరలో కొత్త పార్టీ పెడుతానని ప్రకటన



**అమరావతి:**రాజ్యసభ ఎంపీ పదవికి రాజీనామా చేసి, రాజకీయాలకు గుడ్ బై చెప్పిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తన రాజకీయ పునరాగ మనంపై స్పష్టతనిచ్చారు. బుధవారం తిరు మల శ్రీవారిని దర్శించు కున్న అనంతరం ఆయన మీడియాతో మాటాడారు. త్వరలో కొత్త రాజకీయ పారీ పెడుతానని ఆయన తెలి పారు. ప్రజల గొంతుకను వినిపించేం దుకు కొత్త పార్టీని పెట్టబోతున్నట్లు చెప్పారు. రాష్ట్ర ంలో ఎల్‌నినో ప్రభావంత తగ్గి వర్షాలు కురు వాలని భగవంతుడిని ప్రార్థించినట్లు విజ యసారథి చెప్పారు.ఇన్నాళ్లు ఊరిస్తూ వస్తున్ ఆయన పొలిటిక్ ఎంట్రీకి క్లారిటీ రావడంతో మాజీ ఎంపీ పొలిటికల్ రీ ఎంట్రీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. కాగా, విజయసాయి రెడ్డి కొత్త పార్టీ పేరు ' భారత్ జన వికాస్ ' అంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. కొన్ని మీడియా సంస్థలు 'భారత్ జన వికాస్' పేరు పెట్టినట్లుగా చెబుతున్నాయి. అధికారిక ప్రకటన చేయలేదు.

# బలిమెల నీటి పంపకాలపై సమీక్ష

సీలేరు ఆంధ్ర, ఒడిశా ఉమ్మడి నిర్వహణలో ఉన్న బలిమెల జలాశయం నీటి వినియోగంపై ఇరు రాష్ట్రాల అధికారులు బుధవారం జీకే వీధి మండలం సీలేరు జెన్‌కో అతిథి గృహంలో సమావేశమయ్యారు. ఏ రాష్ట్రం తమ వాటాగా ఎంతెంత నీటిని వినియోగించుకున్నదనే అంశంపై సమీక్ష జరిపారు. 2025-26 నీటి సంవత్సరంలో ఒడిశా ఆంధ్ర కంటే 22.6865 టీఎంసీల నీటిని అధికంగా వినియోగించుకున్నట్టు లెక్కలు తేల్చారు. 2026- 27 నీటి సంవత్సరంలో జూలై నెలలో ఒడిశా తన వాటాగా 5.5065 టీఎంసీల నీటిని వినియోగించుకోగా, ఆంధ్ర తన వాటాలో 4.1569 టీఏంసీల నీటిని వినియోగించుక ంది. దీని ప్రకారం జూలై నెలలో కూడా ఒడి శా ఆంధ్ర కంటే 0.3596 టీఎంసీల నీటిని అధికంగా వినియోగించుకుంది. ప్రస్తుతం బలిమెల రిజర్వాయర్‌లో 22.7650 టీఎంసీ ల నీటి నిల్వలు, జోలాపుట్టులో 13.8497 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నట్టు లెక్కలు తేల్చారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు బలి మెల జలాశయానికి 4,500 క్యూసెక్కులు, జోలాపుట్టుకు 1,5000 టీఎంసీల నీరు వచ్చి చేరుతుందని అంచనా వేశారు. దీని ప్రకారం బలిమెల, లెక్కలు తేల్చారు.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.